నారాయణ చాలా చలాకీ మనిషి డిగ్రీ పాసయ్యి ఖాళీగా ఉన్నాడు. అంత చలాకీ అయిన మనిషి ఖాళీగా ఉంటే ఏం తోస్తుంది? అందుకనే ఏదో ఒక కోతి పని చేస్తూనే ఉంటాడు. అందర్నీ ఏడిపించడం ఫూల్ చెయ్యడం అంటే మహా సర్దా అతనికి. కాలేజీలో చదివేటప్పుడు కూడా ఇతనంటే మిగతా స్టూడెంట్లకి భయం. ఏ మాట అంటే ఏమిటి సమాధానం ఏం చెప్పి అవమానిస్తాడో అని. నారాయణని మాటల్లో జయించడం అంత సులభమైన పని కాదు. ప్రాక్టికల్ జోక్స్ చెయ్యడం అతని దిన చర్యలో ఒక భాగం అయిపోయింది.

ఒకసారి గుళ్ళో హరి కథా కాలక్షేపానికి వెళ్ళాడు. పెద్ద భక్తి ఉండేమీ కాదు, కాలక్షేపం కోసం. హరిదాసు పిట్టకథలు చెప్తూ చాలా ఇంటరెస్టింగ్‌గా చెప్తున్నాడు హరికథని. ఉన్నట్లుండి జనంలోంచి "అయ్యబాబోయ్ పాము" అని గావుకేక పెడ్తూ ఉండేలు బద్ద నుండి రాయిలా రివ్వున జనంలోంచి బయట పడ్డాడు నారాయణ. ఇంకేముంది? కూర్చున్న జనం మొత్తం పాము కరిచిన దానికంటే ఎక్కువగా వెర్రికేకలు పెడ్తూ లేచి పరుగులెత్తారు. హరిదాసు సంగతి చెప్పనే అక్కరలేదు, ఇంటికెళ్ళిన తరువాత పెళ్ళాం చెప్పే వరకూ తెలీదు తను డ్రాయరుతో ఇంటికి వచ్చాడనీ, పంచె ఎక్కడో జారిపోయిందనీ.

నిజానికి అక్కడ పాము రాలేదు. అది నారాయణ అక్కడి జనాన్ని అదరగొట్టడానికి చేసిన పనే.

# ఎర్రరాయి ఉంగరం




ఇంకోసారి ఉదయం ఒక స్పోర్ట్సు మాన్ రన్నింగ్ ప్రాక్టీసు చేస్తుంటే వెనుకగ వెళ్తున్న నారాయణ అతన్ని రోడ్డు మీద వెళ్తున్న కొందరికి చూపించి "పట్టుకోండి దొంగ నా గొలుసు కొట్టేసి పారిపోతున్నాడు" అంటూ గుండెలు బాదుకున్నాడు జనం అతన్ని వెంబడించి పట్టుకుని చితగ్గొట్టేశారు "నాకేం తెలియదు బాబోయ్" అని అతను గోల పెడితే వాళ్ళు నారాయణ కోసం చూశారు. ఎక్కడి నారాయణ? అతను అక్కడినుండి ఎప్పుడో జారుకున్నాడు.

ఆ స్పోర్ట్స్ మేన్ మర్నాటినుండి వేరే చోట రన్నింగ్ ప్రాక్టీసు చేసుకోవడం మొదలు పెట్టాడనుకోండి. అది వేరే విషయం. ఇలా ఉంటాయి నారాయణ ప్రాక్టికల్ జోక్స్.

సుబ్బారావు నారాయణకి కుడిభుజం లాంటివాడు. వాళ్ళిద్దరూ కలిసి చదువుకున్నారు. సుబ్బారావుకి కూడా నిరుద్యోగే. ఇద్దరూ ఉదయం భోజనం చేసిన తరువాత వీధుల్లో పడతారు. సుబ్బారావు నారాయణని బాగా ప్రోత్సహిస్తే, నారాయణ ఎవరో ఒక అమాయకుడిని పట్టుకుని ఏడిపిస్తాడు.

ఆరోజు ఉదయం నుండి కాలక్షేపం కోసం వాళ్ళిద్దరికి ఎవరూ దొరకలేదు, అప్పుడు మధ్యాహ్నం ఒంటిగంట అయింది, ఇద్దరూ ఇరానీహోటల్లో వన్-బై-టూ చాయ్ త్రాగి బస్సుస్టాపు వైపు వెళ్ళారు. అక్కడ బస్సుకోసం ఎదురు చూసే జనాన్ని చూడగానే నారాయణకి మెరుపులా ఒక ఆలోచన తట్టింది,

"ఒరేయ్ సుబ్బా ఇప్పుడు గమ్మత్తు చేస్తాను చూడ్రా"



నారాయణ తన వేలికున్న ఎర్రరాయి ఉంగరం తీసి చొక్కా జేబులో వేసుకున్నాడు.

"ఏం చేస్తున్నావ్ ?" సుబ్బారావు కుతూహలంగా అడిగాడు

"పద ... నువ్వే చూస్తావుగా"

ఇద్దరూ బస్సుస్టాపులోని జనం మధ్యకి వెళ్ళి నిలుచున్నారు ఒక అయిదు నిముషాలు గడిచాయి, సుబ్బారావుకి ఓర్పు నశిస్తూంది నారాయణ ఏమీ చేయబోతున్నాడో అతనికి అంతు పట్టడం లేదు. ఉన్నట్టుండి నారాయణ కెవ్వుమని అరిచాడు. నారాయణ పెట్టిన కేకకి సుబ్బారావు కొద్దిక్షణాలు బిగుసుకు పోయాడు బస్సుస్టాపులో గుండె జబ్బు ఉన్న ఒక ముసలాయన తన గుండె ఎక్కడ ఆగి పోతుందోనని రెండు చేతులూ గుండెమీద వేసి గట్టిగా పట్టుకున్నాడు. సిందు చూలాలు ఎవరైన అక్కడ ఉండి ఉంటే నారాయణ పెట్టిన కేకకి అక్కడికక్కడే కనేసి ఉండేది,

"ఏమైందిరా ?" అని అడిగాడ తేరుకున్న సుబ్బారావు

"నా ఉంగరం నా ఉంగరం...." గుండెలు బాదుకున్నాడు నారాయణ

సుబ్బారావుకి నారాయణ ప్లాను కాస్త అర్థం అయింది,

"ఏమైంది? ఏ మైం ది? " బస్సులోని జనం నారాయణ చుట్టూ మూగారు.

"నా ఉంగరం పడిపోయింది " నారాయణ క్రిందకి వంగి నేలమీద వెతుకుతూ అన్నాడు

"వేలుకున్న ఉంగరం ఎలా పడి పోయిందయ్యా? " అని అన్నారెవరో

"ఆ ఉంగరం వేలికి చాల వదులుగా ఉంది జారి పడిపోయి ఉంటుంది"

"అయినా ఇక్కడే పడిపోయిందని ఏమిటి నమ్మకం? " ఇంకెవర్తో అన్నారు


"నేను బస్సుస్టాపు కొచ్చినప్పుడు నా వేలికి ఉందంగీ ఇప్పుడు చూసుకుంటే లేదు ఇక్కడే ఉక్కడో జారి పడిపోయి ఉండాలి " అన్నాడు నారాయణ ఎంతో దీనంగా

"అయినా ఉంగరం వదులుగా ఉంటే దారం చుట్టుకుని పెట్టుకోవాలి గానీ అలానే పెట్టుకుంటారయ్యా ఎవరైనా? " అంటూ ఒక ముసలాయన మందలించాడు,

"ఇంకా నయం, ఉంగారాన్ని తాడుతో వేలుకి కట్టుకోమని అనడం లేదు దారం చుట్టే ఉంగరం షో

---

పార్వతమ్మగారు 'జూ' చూడ్డానికొచ్చారు.
"ఇదిగో చూడబ్బీ ఒకవేళ ఆ సింహానికి మాట్లాడటం వస్తే ఏమంటుందంటావు?" అనడిగింది 'జూ' కాలూకు మనిషిని అసక్తిగా
"బహుశా- క్షమించండి, నేను పెద్దపులిని అంటుందేమోనండీ" అన్నాడతను తేలికగా




"పోదులెండి" అంటూ నారాయణ విసుక్కున్నాడు

"షో పోతుందనుకుంటే ఇప్పుడు బంగారంలాంటి ఉంగరమే పోయింది గదయ్యా"

"బంగారం లాంటిది కాదండీ నిజంగా బంగారం ఉంగరమే"

"ఉంగరం ఎలా ఉంటుంది?" ఒక యువకుడు ముందుకు వచ్చి ప్రశ్నించాడు

"ఎర్రరాయి ఉంగరం సార్ అత్తగారు పెట్టింది" ముక్కు చీదాడు నారాయణ

సుబ్బారావు కూడా ముక్కు చీదాడు

"నువ్వు కూడా ఎందుకయ్యా ముక్కు చీదుతావ్?"

"అతని అత్తగారు మా అమ్మగారు" మళ్ళీ ముక్కు చీదాడు సుబ్బారావు "వీడు ఉంగరం పారేసుకున్నందుకు మావాళ్ళు మళ్ళీ వీడికో కొత్త ఉంగరం కొని పెట్టాలి అదీ నా బాధ"

"మీరిలా బెంబేలు పడకండి ఉంగరం ఇక్కడే ఎక్కడో పడిందని అంటున్నారుగా అందరం కలిసి వెతికితే దొరక్కపోదు" అన్నాడా యువకుడు నేలమీదికి వంగి తుక్కల్లా కాలితో మట్టి తవ్వుతూ

బస్సుస్టాండులోని జనం అందరూ క్రిందికి వంగి ఉంగరం కోసం వెతకడం మొదలు పెట్టారు

సుబ్బారావు, నారాయణ కూడా వాళ్ళతో బాటు వెతకసాగారు ఈలోగా దారిన పోయే కొంతమంది ఆగి కనుక్కొని, వాళ్ళు కూడా వెతకడం మొదలు పెట్టారు ఆ వెతికే వాళ్ళలో కొందరు ఉంగరం గనుక తమకే దొరికితే నెమ్మదిగా కాజేద్దామనే దురుద్దేశంతో కూడా లేకపోలేదు అందుకనే వాళ్ళు మరింత దీక్షతో నేలమిద చంటి పిల్లల్లా ప్రాకుతూ వెతుకుతున్నారు

సమయం గడిచిపోతూంది బస్సులు వస్తున్నాయి బస్సుస్టాపులోని జనం

బస్సుల్లో ఎక్కుతున్నారు బస్సు లోంచి దిగిన జనం ఉంగరం కోసం వెతుకుతున్నారు దారిలోని మనుషులు కూడా వచ్చి వెతుకుతూనే ఉన్నారు. విసుగు పుట్టిన వాళ్లు వెళ్తున్నారు- కొత్త వాళ్లు వస్తున్నారు ఎర్రరాయి ఉంగరం కోసం వెతుకులాట సాగుతూనే ఉంది

అలా ఒకగంట గడిచి పోయింది

"ఏమండీ నేనీ ప్రక్కనే ఉన్న ఇరానీ హోటల్లో టీ త్రాగి ఇప్పుడే వచ్చేస్తాను ఉంగరం దొరికితే దయ చేసి చెప్తారుకదూ?" అని ఒకతన్ని అడిగాడు నారాయణ.

"ఓ తప్పకుండా దానికేం భాగ్యం? మీరు వెళ్ళి టీ త్రాగిరండి పాపం ఎప్పటినుండి వెతుకుతున్నారో అలిసిపోయి ఉంటారు "

నారాయణా, సుబ్బారావూ ఇరానీ హోటలుకి వెళ్లారు కుర్చీల్లో కూర్చుంటూ విరబడి నవ్వారు ఇద్దరూ

"వాళ్ళని భలే ఫూల్ చేశావురా నారాయణా "

"మరేమనుకున్నావ్ మనమంటే? ఇంక వాళ్లు అలా వెతుకుతూనే ఉంటారు పాతవాళ్లు వెళ్లిపోతూ ఉంటారు కొత్తవాళ్లు వచ్చి వెతుకుతూ ఉంటారు ఈరోజు చీకటి పడేవరకూ అలా వెతక వలసిందే మనం మాత్రం ఇప్పట్నుంచి ఇటే ఇంటికి వెళ్ళిపోతాం " మళ్లీ విరగబడి నవ్వాడు నారాయణ

నారాయణ వికటాట్టహాస్యానికి ప్రక్క టేబులు దగ్గిర కూర్చుని చాయ్ త్రాగే ఒక మనిషి నోట్లో బదులు ముక్కులోకి పోసుకున్నాడు చాయ్‌ని

సర్వరుకి కోసం చెప్పారు ఇంతలో బస్సు స్టాపులో వీళ్లని హోటలుకి వెళ్లరండి అని చెప్పిన మనిషి వగర్చుకుంటూ పరుగెత్తుకుని వచ్చాడు

"మీ ఉంగరం దొరికిందండీ " అన్నాడు ఆయాస పడుతూ

నారాయణ సుబ్బారావు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు అతనే మంటున్నాడో ఒక పట్టాన వాళ్లిద్దరికి అర్థం కాలేదు

"అప్పుసుసార్ నిజం మేం ఉంగరం కోసం వెతుకుతుంటే ఇద్దరు మనుషులు మోటర్ సైకిలు మీదవచ్చి అక్కడి కిళ్లీ కొట్టు దగ్గర ఆగి సిగరెట్లు తీసుకొన్నారు మేం ఏం వెతుకుతున్నామని వాళ్లు అడిగారు మేము చెప్పాము వాళ్లు ఇలా వెతకడం మొదలు పెట్టారో లేదో అలా దొరికి పోయింది ఎర్రరాయి ఉంగరం వెంటనే వాళ్లు మోటర్ సైకిలు ఎక్కి మీ ఉంగరంతో సహా తుర్రుమని వెళ్లిపోయారు ఆ కంగారులో వాళ్ల మోటర్ సైకిలు నెంబరు నోట్ చేసుకోవాలన్న ఆలోచన మా ఎవ్వరికీ కలగలేదు "

నారాయణకి ఏదో అనుమానం వచ్చి తన చొక్కా జేబులు తడిమి చూసుకుని గుండెలు బాదుకుంటూ గొల్లుమన్నాడు

క్రిందికి వంగి ఉంగరం కోసం వెతుకుతున్నట్టు నటించేటప్పుడు నారాయణ జేబులోని ఉంగరం నిజంగానే జారి పడిపోయింది పాపం ★